






ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పాట్ ఎడిషన్ EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 337 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/- | గురువారం 10 జూలై 2025

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..

## కొత్త సంస్కరణలు తీసుకొస్తాం:సీఎం చంద్రబాబు

**కొత్తచెరువు, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నా. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి.



విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్కు అభినందనలు. ఎవరినైనా మర్చిపోతాం కానీ, టీచర్లను మరచిపోలేం. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది. పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి. విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉటుంది. నేను మహిళా పక్షపాతిని.. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. మగ, ఆడ బిడ్డలను సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మీ పిల్లలని ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. మీ పిల్లల చదువు బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్ తో గిన్నిస్ రికార్డు నెలకొల్పాం. విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ తెచ్చాం. పిల్లలు స్కూల్కు డుమ్మా కొడితే తల్లిదండ్రులకు వెంటనే తెలిసిపోతుంది. పిల్లలకు మంచి యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్ను కూడా నియమించలేదు. టీచర్లు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలి. ఆంగ్ల మాధ్యమం పెట్టామంటూ లేనిపోని అపోహలు తీసుకొచ్చారు. టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం.. కొత్త సంస్కరణలు తీసుకొస్తాం" అని సీఎం అన్నారు.



# యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్..

## మరోసారి వైద్య పరీక్షలు

**హైదరాబాద్, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు.



ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.

# కల్తీ కల్లు ఘటన.. మృతుల

## కుటుంబాలకు రూ.20 లక్షలు ఇవ్వాలి:కేటీఆర్

**హైదరాబాద్, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** కూకట్పల్లిలో పరిధిలోని కల్తీ కల్లు ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ ఘటన బాధాకరమన్న ఆయన.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో ఉన్న బాధితులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.



# లోకేశ్‌తో కుష్ టెక్ సీఈవో భేటీ..

# డి2ఎం టెక్నాలజీపై చర్చ

**అమరావతి, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** సరికొత్త టెక్నాలజీ 'డి2ఎం'ను ఆంధ్రప్రదేశ్కు తెచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ సిద్ధమవుతున్నారు. డైరెక్ట్ టు మొబైల్ టెక్నాలజీ పితామహుడు, కొరియాకు చెందిన కుష్ టెక్ కంపెనీ సీఈవో ఎరిక్ షిన్.. లోకేశ్తో భేటీ అయ్యారు. ఈ చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. ఏపీలో ఫీచర్ ఫోన్లు, ట్యాబ్ల తయారీ యూనిట్లు పెట్టాలని లోకేశ్ ఆహ్వానించారు.



మారుమూల పల్లెలు, గిరిజన, అటవీ, కొండ ప్రాంతాల్లో సేవలందించాలని కోరారు. సింగిల్ విండో విధానంలో కంపెనీకి కావాల్సిన స్థలం, అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అన్ని రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. డీ2ఎమ్ టెక్నాలజీని భారత్లోకి తెచ్చేందుకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సైతం తాను మాట్లాడతానని లోకేశ్ చెప్పారు. ఇంటర్నెట్, వైఫై, సిమ్ కార్డు సాయం లేకుండానే ప్రజలకు లైవ్ టీవీ, ఇంటర్నెట్, కాల్స్ అందించే సరికొత్త టెక్నాలజీ ఈ డీ2ఎమ్. ముఖ్యంగా గిరిజన, అటవీ, కొండ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో నివసించే ప్రజలకు ఈ సాంకేతికత ద్వారా తయారైన ఫోన్, ట్యాబ్లు ఉపయోగకరంగా ఉంటాయి. లోకేశ్తో భేటీ అయిన ఎరిక్ షిన్ బృందంలో జంగ్ హూన్ కిమ్, సారిన్ సువర్ణ, శశి దొప్పలపూడి, సాగర్ దొడ్డపనేని ఉన్నారు. ఈ టెక్నాలజీ సాయంతో పనిచేసే ఫీచర్ ఫోన్, ట్యాబ్ నమూనాను లోకేశ్కు వారు చూపించారు. 'డి2ఎం' టెక్నాలజీ ఫీచర్ ఫోన్, ట్యాబ్ను చూసిన మంత్రి.. ఎరిక్ షిన్, ఆయన బృందాన్ని అభినందించారు. ఇవి అందుబాటులోకి వస్తే పేదల జీవితాలు మారిపోతాయని ఈ సందర్భంగా లోకేశ్ అభిప్రాయపడ్డారు.

# కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం..

## హాజరైన సీఎం చంద్రబాబు, లోకేశ్

**అమరావతి, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో మరో రికార్డు సాధనకు రంగం సిద్ధమైంది. ఒకే రోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని (మెగా పీటీఎం-2.0) ప్రభుత్వం నిర్వహిస్తోంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు.. అందరినీ ఒక చోటకు తీసుకొచ్చింది.



ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. భవిష్యత్లో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు.

### ఉపాధ్యాయుడిగా మారిన సీఎం చంద్రబాబు



మెగా పీటీఎం-2.0 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. 'వనరులు' అనే సబ్జెక్టుపై క్లాస్ చెప్పారు. మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కలిసి పాఠాలు విన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించిన సీఎం చంద్రబాబు.. మార్కులపై ఆరా తీశారు. తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాల ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఫొటోలు దిగారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. పాఠశాలల్లో మార్పులు తీసుకొచ్చారని ప్రశంసించారు.

# 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే

## అన్నారుగా..:కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

**జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. "సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను.



ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు. నాయకత్వం రొటేషన్ పై పార్టీ హైకమాండ్ టైమ్స్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదన్నారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని.. వాటిని తాము అమలుచేస్తామన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్ దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్ కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్గాంధీ అపాయింట్మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని సిద్ధరామయ్య వివరించారు. నిధుల కొరత లేదని.. తగినన్ని నిల్వలు ఉన్నాయన్నారు. ఒకట్రెండ్ ఇబ్బందులు ఉండొచ్చని.. అంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినట్లు కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఈడీ కాంగ్రెస్ నాయకులనే టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించిన అనంతరం తాను చేసేది ఏమీలేదని ఆ పీఠంపై కన్నేసిన డీకే శివకుమార్ నిర్వేదంతో వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనా, ప్రార్థనలు విఫలం కాలేదని ఆయన పేర్కొన్నారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం విషయంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది.

# తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభం

**హైదరాబాద్, జూలై 10, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరుగుతున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.



గత సమావేశంలో ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్ సమావేశాన్ని 'స్టేటస్ రిపోర్ట్ మీటింగ్'గా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు జరిగిన 18 మంత్రిమండలి సమావేశాల్లో తీసుకున్న 327 నిర్ణయాలు, వాటి అమలుపై 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్'ను ఈ భేటీలో సమర్పించి చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీలో మరమ్మతులపై ఎన్డీఎస్ఏ. విజిలెన్స్ ఇచ్చిన నివేదికలపై చర్చించే అవకాశాలున్నట్లు తెలిసింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు, గోశాలల నిర్మాణం, మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు.. తదితర అంశాలపైనా మంత్రిమండలి చర్చించనున్నట్లు సమాచారం.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్ స్పెషల్
ప్రతి అక్షరం ప్రజల కోసం




## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1794:** పద్మనాభ యుద్ధం జరిగింది.
- **1846:** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 500 మంది బోయ సైన్యంతో కోయిలకుంట్ల ఖజానాపై దాడిచేసి, సిబ్బందిని చంపి, ఖజానాను దోచుకున్నాడు. (చిత్రంలో)
- **1916:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభాపతి, కాంగ్రెసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు కోన ప్రభాకరరావు జననం (మ.1990).
- **1920:** రంగస్థల నటుడు పీసపాటి నరసింహమూర్తి జననం (మ.2007).
- **1928:** భారతదేశంలో తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ అమరేశ్వరి జననం (మ.2009).
- **1939:** సాహితీవేత్త, విద్యావేత్త కేతు విశ్వనాథరెడ్డి జననం (మ.2023).
- **1945:** తెలుగు సినిమా హాస్య నటుడు కోట శ్రీనివాసరావు జననం.


పద్మనాభ యుద్ధం


ఉయ్యాలవాడ నరసింహారెడ్డి


కోన ప్రభాకరరావు


నరసింహమూర్తి


జస్టిస్ అమరేశ్వరి


కేతు విశ్వనాథరెడ్డి


కోట శ్రీనివాసరావు

## 'డబుల్' బాహుబలి.. 'రిలీజ్ పై రాజమౌళి పోస్ట్




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన చిత్రం 'బాహుబలిస ప్రభాస్, అనుష్క, రాణా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ల నటన.. రాజమౌళి టేకింగ్, ఎం.ఎం.కీరవాణి సంగీతం, సెంథిల్ కెమెరా వర్క్.. సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ఇది చరిత్ర సృష్టించి నేటికి పదేళ్లు. ఈ సినిమాను గుర్తుచేసుకుంటూ డైరెక్టర్ రాజమౌళి పోస్ట్ పెట్టారు. దీన్ని మరోసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్నట్లు తెలిపారు. "బాహుబలి.. ఎన్నో ప్రయాణాలకు నాంది.. మరెన్నో మధుర జ్ఞాపకాలు.. ఎంతోమందికి స్ఫూర్తి.. ఈ సినిమా విడుదలై పదేళ్లు పూర్తయింది. రెండు భాగాలుగా అలరించిన బాహుబలి ఇప్పుడు ఒకే పార్ట్ మీ ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ఇది రిలీజ్ కానుంది. ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది" అని పోస్ట్ పెట్టారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానుంది. దీంతో ఈ సినిమా మరోసారి చరిత్ర సృష్టించి.. రీరిలీజ్లోనూ రికార్డులు సొంతం చేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. వైరలవుతోన్న 'బాహుబలివస్తున్నాడు'..ఈ సినిమా పదేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన తెలుగు హ్యాష్ట్యాగ్ వైరల్గా మారింది. బాహుబలివస్తున్నాడు' అనే హ్యాష్ట్యాగ్ సినీ ప్రియులు ఈ చిత్రానికి సంబంధించిన విశేషాలను పంచుకుంటున్నారు. ఈ హ్యాష్ట్యాగ్ తెలుగులోనే మొదటిదని రాజమౌళి 2015లో ఓ పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా ఆ పోస్టు కూడా నెటిజన్లు షేర్ చేస్తున్నారు. ఇందులోని పాటలు, సన్నివేశాలు మరోసారి ఎక్స్లో సందడి చేస్తున్నాయి.

## ఓటీటీలోకి మిస్టరీ కామెడీ చిత్రం.. స్ట్రీమింగ్ ఎక్కడంటే!



ఇంద్రనీల్ గోపీకృష్ణన్ దర్శకత్వంలో తెరకెక్కిన మలయాళ చిత్రం 'డిటెక్టివ్ ఉజ్వలన్స. ధ్యాన్ శ్రీనివాసన్, సీజు విల్సన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మిస్టరీ కామెడీ చిత్రం మే 23న ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఇప్పుడు ఓటీటీ ఆడియన్స్ను అలరించేందుకు సిద్ధమైంది. నెట్ఫ్లిక్స్ వేదికగా జులై 11 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ను పంచుకుంది. ఉజ్వలన్ (ధ్యాన్ శ్రీనివాసన్) లైబ్రరీని నిర్వహిస్తూ.. గ్రామ డిటెక్టివ్గా పని చేస్తుంటాడు. పోలీసులకు కొన్ని కేసుల్లో సహాయం చేస్తుంటాడు. ఇదే సమయంలో తాను నివసిస్తోన్న ఊరిలో ఓ సీరియల్ కిల్లర్ తప్పించుకుంటాడు. అతడు చేసిన హత్యలేంటి.. అతడిని ఎలా పట్టుకున్నారు. దీనికోసం గ్రామస్థులు, పోలీసులకు ఉజ్వల్ ఎలాంటి సాయం చేశాడు అనే కథాంశంతో 'డిటెక్టివ్ ఉజ్వలన్' రూపొందింది. ఈ చిత్రం విడుదలైన సమయంలో ఇందులోని కొన్ని కామెడీ సన్నివేశాలు సోషల్ మీడియాలో నెటిజన్లను ఆకర్షించాయి. దీని స్క్రీన్ప్లేకు కూడా ప్రశంసలు అందాయి.

రిపబ్లిక్ సినిమా CINEMA

## మోహన్లాల్తో సినిమా క్యాన్సిల్..
### రాత్రికి రాత్రే 9 ప్రాజెక్టులలో తీసేశారు: విద్యాబాలన్



భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు నటి విద్యాబాలన్. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె కెరీర్ తొలినాళ్లలోని చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. మోహన్లాల్లో సినిమా మధ్యలో ఆగిపోవడంతో రాత్రి రాత్రే 9 ప్రాజెక్టులో ఆమెను తీసేశారని వెల్లడించారు. ఆమెపై ఐరెన్లెగ్ అనే ముద్ర కూడా పడిందన్నారు. "మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్లాల్తో కలిసి 'చక్రం' అనే సినిమాకు సంతకం చేశాను. అది కొన్ని రోజులు షూటింగ్ కూడా జరిగింది. ప్రజల్లోకి వెళ్లింది. అయితే అనూహ్యంగా ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ఆ సినిమా ఆగిపోవడానికి నేనే కారణమని ప్రచారం జరిగింది. నన్ను 'ఐరెన్ లెగ్' అని అన్నారు. రాత్రికి రాత్రే నేను సంతకం చేసిన 9 దక్షిణాది ప్రాజెక్ట నుంచి నన్ను తొలగించారు. కానీ, ఆ సినిమా ఆగిపోవడానికి కారణం నేను కాదు. మోహన్లాలు, దర్శకుడికి అభిప్రాయ భేదాల వల్ల అది ఆగిపోయింది" అని విద్యాబాలన్ చెప్పారు. ఆ ప్రభావం తన కెరీర్పై పడిందన్నారు. తనపై తనకున్న నమ్మకమే ఈరోజు ఈ స్థాయిలో ఉంచిందన్నారు విద్యాబాలన్. ప్రారంభంలో అమితాబ్ బచ్చన్, టబు వంటి నటీనటులు కూడా తిరస్కరణలకు గురయ్యారని గుర్తుచేసుకొని ముందుకుసాగినట్లు తెలిపారు. విశ్వాసంతో ముందుకుసాగితే ఏదో ఒకరోజు కచ్చితంగా మనది అవుతుందన్నారు. ముంబయికి చెందిన విద్యాబాలన్ 2003లో ఓ బెంగాలీ సినిమాతో సినీ పరిశ్రమకు పరిచయమయ్యారు. 2005లో 'పరిణిత' సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టారు. సిల్క్ స్మిత జీవితకథ ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'ది డర్టీ పిక్చర్' తో విద్యాబాలను మంచి గుర్తింపు వచ్చింది. మహిళా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకొంటూ.. అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నో పురస్కారాలు కూడా ఆమెను వరించాయి.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

రిపబ్లిక్ స్పోర్ట్స్

## కరుణ్ నాయర్ 'నెంబర్ 3' ప్లేయర్ కాదు: మాజీ క్రికెటర్




లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్ తో భారత జట్టు మూడో టెస్టులో ఆడనుంది. రెండో మ్యాచ్లో అద్భుత విజయం సాధించిన టీమ్ ఇండియాకు లార్డ్స్ మాత్రం పెనుసవాల్ తప్పదు. ఈ క్రమంలో తుది జట్టుపై మేనేజ్మెంట్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అందరిలోనూ ఆసక్తి పెరిగింది. గత రెండు టెస్టుల్లో అంతగా ప్రభావం చూపించని కరుణ్నాయర్పై వేటు పడే అవకాశం ఉందని సమాచారం. అతడికి బదులు సాయి సుదర్శన్ను తీసుకుంటే మంచిదనే సూచనలూ వస్తున్నాయి. గత టెస్టులో కుల్దీప్యాదవ్కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసినవారూ లార్డ్స్ కొచ్చేసరికి తమ అభిప్రాయాన్ని మార్చుకోవడం గమనార్హం. "గత మ్యాచ్లో ఆసక్తికరమైన సెలెక్షన్లు జరిగాయి. వాటిల్లో కొన్నింటిని నేను అంగీకరించలేదు. చివరికి విజయం సాధించడంతో ఆ నిర్ణయాలన్నింటినీ కవర్ చేసేసింది. సాయి సుదర్శన్ను ఒక్క మ్యాచ్కే పక్కన కూర్చోబెట్టడం సరికాదు. కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలి. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్లో కాస్త ఫర్వాలేదనిపించాడు. లార్డ్స్ కోసం ఎంపిక చేసే జట్టులో అతడు తప్పకుండా ఉండాలి. మూడో స్థానంలో కరుణ్ నాయర్ బ్యాటింగ్కు వస్తున్నాడు. అతడు అంతగా ప్రభావం చూపించడం లేదు. సాయి సరిగ్గా సరిపోతాడు. కరుణ్ నాయర్ నా లెక్క ప్రకారం నెంబర్ 3 ప్లేయర్ కాదు. మూడో టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్పై మేనేజ్మెంట్ ఇంకాస్త దృష్టి పెడుతుందని భావిస్తున్నా. ఇంగ్లాండ్ బౌలింగ్ ఎటాక్ మరింత దూకుడుగా ఉండే అవకాశం ఉంది" అని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

### కుల్దీప్ ఛాన్స్పై భిన్నాభిప్రాయాలు

లార్డ్స్ వేదిక పేసర్లకు అనుకూలం. ఈ విషయంలో మరోమాట ఉండదు. దీంతో భారత తుది జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్కు అవకాశం రావడం కష్టమే. మాజీ పేసర్ వరుణ్ ఆరోన్ అవసరం లేదని చెప్పగా.. పార్థివ్ పటేల్తో పాటు దీప్ దాస్ గుప్తా మాత్రం కుల్దీప్ యాదవ్కు చోటివ్వాలని సూచించారు. బుమ్రా, కుల్దీప్ స్పెషలిస్టు.. వారిని పక్కన పెట్టడం సరైంది కాదని పార్థివ్ వ్యాఖ్యానించాడు. పిచ్ నెమ్మదించినప్పుడు చైనామన్ బౌలర్ కీలకంగా మారే అవకాశం ఉందని పార్థివ్ విశ్లేషించాడు.

## ఇంటి చిట్కాలు


## ఎన్నిసార్లు చేసినా చపాతీలు అప్పడాల్లా వస్తున్నాయా, కొన్ని స్టెప్స్ ఫాలో అయితే మెత్తని సాఫ్ట్ చపాతీలు మీరూ చేస్తారు

మన ఇళ్లలో చాలా మంది చపాతీలు చేస్తుంటారు. అయితే, కొంతమందికి ఇవి మెత్తగా సాఫ్ట్గా వస్తే, మరికొంతమందికి అప్పడాల్లా వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఏ పని అయినా మనం మొదలుపెట్టగానే రాదు. చేయగా చేయగా అందులో మనం ఎక్స్పర్ట్స్ అయిపోతాం. అందులోనే చపాతీలు కూడా. చపాతీలు చేయడం చాలా మందికి కష్టమైన పనిలా అనిపిస్తుంది. అంత ఈజీగా రావు కూడా. ఇదివరకటి రోజుల్లో చపాతీలు, రోటీలు ఎక్కువగా నార్త్ వాళ్లు మాత్రమే చేసుకునే డిష్లా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా మంది చపాతీలను మన డైటల్లో భాగం చేసుకున్నారు. బరువు తగ్గాలనుకునేవారు రాత్రుళ్లు అన్నం బదులు చపాతీలనే తింటున్నారు. మరి అంత ఇంపార్టెన్స్ ఉన్న చపాతీలని చక్కగా చేసుకుని తినడం అందరికీ అంత త్వరగా రాదు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అయితే, అందరూ కూడా యాడ్లో చూపించినంత సాఫ్ట్ చపాతీలను చేయొచ్చు. మరి అదెలానో తెలుసుకోండి.



### మంచి గోధుమపిండి



ముందుగా చపాతీలు చేయడానికి మంచి గోధుమపిండి తీసుకోవాలి. మార్కెట్లో దొరికే చాలా రకాల పిండిలో కల్తీ జరుగుతోంది. అలా కాకుండా మంచి చపాతీ పిండి తీసుకోండి. మీకు వీలైతే గోధుమలు తీసుకునే మీర మిల్లు పట్టించండి. దీంతో స్వచ్ఛమైన, కల్తీ లేని గోధుమ పిండిని వాడుకోవచ్చు.

### పిండి కలుపుకోవడం



ఇప్పుడు పిండిలో కొద్దిగా ఉప్పు, మరికొద్దిగా నూనె కావాలనుకుంటే నెయ్యి వేసి కలపండి. ఆ తర్వాత కొద్దికొద్దిగా నీరు కలుపుతూ పిండిని గట్టిగా కలపండి. అయితే, నీరు కలిపే విషయంలో జాగ్రత్త అవసరం. కొద్దికొద్దిగా నీరు వేయాలి. పిండి మరీ గట్టిగా ఉండకూడదు. అలా అని మరీ లూజ్గా ఉండకూడదు. చక్కగా మెత్తగా కలుపుకోండి.

### పక్కన పెట్టడం




కలిపి పెట్టుకున్న పిండిని మినిమం 15 నిమిషాలు ఓ పల్చని గుడ్డ కప్పి దానిపై ఓ బౌల్ పెట్టి నాననివ్వండి. దీంతో పిండి చక్కగా నానుతుంది. చపాతీలు కూడా చక్కగా మృదువగా వస్తాయి. పిండిని ఆరనివ్వకుండా చూడండి.

### చపాతీలు చేయండి



ఇప్పుడు నానిన పిండిని చిన్న చిన్న ముద్దల్లా చేసి ఒక్కో ముద్దని చపాతీల్లా చేయాలి. కొద్దిగా స్ప్రెడ్ చేయగానే వాటిపై కొద్దిగా నెయ్యి, పొడి పిండి చల్లండి. దీనిని చుట్టి ఓ రోల్ చేసి ఇప్పుడు మళ్లీ చపాతీలు చేయండి.

### కాల్చడం



ఇలా తయారైన చపాతీలను వేడి చేసిన పెనం మీద వేయండి. ఒక వైపు కాస్తా బబుల్స్లా రానే తిప్పేసి మరోవైపు కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి చక్కగా కాల్చండి. ఇలా ప్రతీ స్టెప్ పర్ఫెక్ట్గా చేస్తే పూరీల్లా పొంగే చపాతీలు రెడీ అవుతాయి. మనం చేసేటప్పుడు ఓ సారి రోల్ చేసి మళ్లీ చేశాం కాబట్టి, లోపల కూడా పొరలు పొరలుగా చక్కగా వసా-_యి. ఈ చపాతీలను మీకిష్టమైన కూరతో ఆస్వాదించడమే.



